## అందరి సహకారంతో ఇందిరమ్మ రాజ్యంలో

# ప్రజాసమస్యల పరిష్కారం



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 21** :వేములపల్లి మండలం ప్రజా సమస్యలపై ప్రజా పాలనలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ వేములపల్లి మండల కార్యాలయంలో అధికారులతో కలసి ఇప్పటివరకు ప్రజా పాలనలో సేకరించిన దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులకు వచ్చిన ఫిర్యాదులు ఇప్పటివరకు పరిష్కరించిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం , రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామ పంచాయితీ కార్యదర్శిల పాత్ర చాలా కీలకమన్నారు. వేములపల్లి మండలంలో ధాన్యం పండించే రైతులు అధికమని ధాన్యం కొనుగోలు విషయంలో రైస్ మిల్లులకు తరలించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు అందరూ గ్రామాల్లో రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. రైతులకు రవాణా విషయంలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రమాదాలు జరగకుండా రహదారులు అన్ని మరమ్మతు పనులు చేయాలని ఆర్

### ■ ఎమ్మెల్యే బిఎల్ఆర్

అండ్ బి, నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. అనంతరం ప్రజలతో, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వారి నుంచి ఫిర్యాదులు సేకరించి మాట్లాడుతూ ప్రజలు, రైతులు తమ సమస్యలు పరిష్కారం కోసం మిర్యాలగూడ పట్టణం వరకు దూర ప్రయాణాలు చేసి ఇబ్బంది పడుతున్నారు అలా వారికి ఇబ్బంది కలగకుండా అధికారులను వారి దగ్గరకి తీసుకొని రావాలని అనే లక్ష్యంతో ఏర్పాటు చేసిందే ప్రజా సమస్యలపై ప్రజా పాలన కార్యక్రమం ప్రతీ వారం ఆయా మండలాల అధికారుల సమక్షంలో కొనసాగుతుందన్నారు. అధికారులు ఫిర్యాదులు తీసుకోడమే కాదు వాటి పరిష్కారం కూడా వేగంగా జరగాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం నిర్మాణం జరగాలంటే ప్రజా పాలన విజయవంతంగా నిర్వహిస్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు టీ. అర్జున్, కాంతారెడ్డీ, ఎల్లారెడ్డి, తహసీల్దార్ ఎండీ. సాధత్, ఎంపీడీఓ శారద,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.






నవభూమి
నల్లగొండ
అనుబంధం
22 అక్టోబర్,2024 మంగళవారం పేజీలు:3
www.epaper.navabhoomi.in


## అస్థిత్వ వేదనా

# భరితం 'ఖుర్బానీ'

- ■ ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కె. శ్రీనివాస్
- ■ సయ్యద్ గఫార్ రచించిన ఖుర్బానీ కథల సంపుటి ఆవిష్కరణ
- ■ రవీంద్రభారతి మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాహితీకార్యక్రమం
- ■ తాడి ప్రకాశ్ అధ్యక్షన జరిగిన సభకు ప్రముఖులు హాజరు

**రవీంద్రభారతి-నవభూమిప్రతినిధి:** కవి,రచయిత, నటుడు,దర్శకుడు సయ్యద్ గఫార్ రచించిన ఖుర్బానీ కథల సంపుటి ముస్లిం అస్థిత్వ వేదనలకు అద్దం పట్టిందని ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కె. శ్రీనివాస్ పేర్కొన్నారు. రవీంద్రభారతి మినీ కాన్ఫరెన్స్ హాల్లో సయ్యద్ గఫార్ రచించిన కథల సంపుటి 'ఖుర్బానీ'ని ఆవిష్కరించిన కె శ్రీనివాస్ అనంతరం ప్రసంగిస్తూ ముస్లింలు తమ వ్యధలను తామే రాసుకుంటుండటం వల్ల వాళ్ల జీవితాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. ముస్లిం జీవితాలను తన కోణం నుంచి చూసిన తీరు అద్భుతమన్నారు. సభకు అధ్యక్షత వహించిన తాడి ప్రకాశ్ మాట్లాడుతూ కథలను అద్భుతంగా మలిచే కనికట్టు గఫార్‌కు ఉందన్నారు. ప్రముఖ చరిత్ర కారుడు,కవి డా.రామోజు హరగోపాల్ మాట్లాడుతూ ఖుర్బానీ కథలు గుడ్ ఫీల్ కలిగించాయన్నారు. యథార్థ పాత్రల ముందు కూర్చొని రచయిత వాళ్ల అంతరంగాన్ని ఆవిష్కరించినట్లుగా ఉందన్నారు. కవియిత్రి జూపాక సుభద్ర కథలను సమీక్షిస్తూ 13 కథలు నిజజీవితాన్ని ఆవిష్కరించాయన్నారు. హంస కథలో చెత్తను ఏరుకునే అమ్మాయి చదువు పట్ల పడే తాపత్రయం కన్నీళ్లు తెప్పిస్తాయన్నారు. వేధనాభరితంగా, హృద్యంగా రచయిత పాత్రలను చిత్రీకరించారన్నారు. కవి,రచయిత కృపాకర్ మాదిగ మాట్లాడుతూ అస్థిత్వ కథలు మరెన్నో రావాలన్నారు. అనేక అణచివేతల మధ్య ముస్లింలు ఇప్పుడు చక్కని రచనలు చేస్తున్నారన్నారు. కేంద్ర పురస్కార గ్రహీత సినీ గేయ రచయిత అశోక్ తేజ మాట్లాడుతూ గఫార్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సీఎం ఓస్డీ వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ ముల్కనూరు గ్రంథాలయం ఐదు సార్లు నిర్వహించిన కథల పోటీల్లో ఐదుసార్లు బహుమతిని సయ్యద్ గఫార్ గెల్చుకున్నాడని చెబుతూ ముల్కనూరు గ్రంథాలయ స్థాపన గురించి వివరించారు. అలాగే మట్టి ముద్రణ తరఫున మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు మాట్లాడుతూ తన తండ్రి ఆశయం మేరకు పుస్తకాల ప్రచురణ ప్రారంభించానని, కొందరి రచనలను అనుకున్న ప్రకారం పూర్తి చేయలేకపోయానని, మరిన్ని పుస్తకాలు వెలుగులోకి తీసుకువస్తానని పేర్కొన్నారు. ప్రజా యుద్ధ నౌక దివంగత గద్దర్ కుమార్తె వెన్నెల మాట్లాడుతూ తన తండ్రి గద్దర్‌కు పుస్తకాలంటే విపరీతమైన ప్రీతి అన్నారు. పుస్తకాల కోసమే తాను నిర్వహిస్తున్న స్కూల్లో పెద్ద గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశానన్నారు. సాహితీ విమర్శకుడు జిలకర శ్రీనివాస్ ముస్లిం అస్థిత్వ కథలకు ఖుర్బానీ వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి షెహనాజ్ (అనంతపురం),విముక్తికోసం సినిమా దర్శకులు ఉదయ్‌కుమార్,ప్రముఖ రచయిత చంద్రశేఖర ఆజాద్ తదితరులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. తొలుత షేక్ బాబా ఆలపించిన గానం అందర్నీ ఆకట్టుకుంది. కథా రచయిత గఫార్ సభకు విచ్చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా నవభూమి తెలుగు దినపత్రిక సంపాదకులు అజీద్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. మూడున్నర గంటల సేపు సాగిన ఈ సాహితీ కార్యక్రమానికి వచ్చిన సాహితీ ప్రియులు చివరిదాకా ఉండటం విశేషం.



## 30 మంది అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం

### నిర్వహించిన పార్టీ అన్నారం గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల లింగయ్య



**పెన్‌పహాడ్ అక్టోబర్20 నవభూమి :** పెన్ పహాడ్ మండల పరిధిలోని నాగులపాటి అన్నారం బ్రిడ్జి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల లింగయ్య గారి పుట్టినరోజు సందర్భంగా మీసాల లింగయ్య వారి ధర్మపత్ని మీసాల కలమ్మ గార్లు అన్నారం గ్రామంలోని శ్రీ శ్రీ కనకదుర్గమ్మ ఆంజనేయ స్వామి దేవాలయంలో 30 అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అందుకు అయ్యప్ప స్వాములు మీసాల లింగయ్య గారికి అయ్యప్ప స్వామి సన్నిధానం తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు మీకు మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని అయ్యప్ప భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటాలి

### సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బిజెపి సెక్రటరీ కాసం వెంకటేశ్వర్లు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 21 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం మండలంలోని అంతమ్మ గూడెం గ్రామంలో నిర్వహించిన బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రవేశపెట్టిన పథకాలతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటిందని తెలిపారు. ఇదేవిధంగా కార్యకర్తలంతా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీని బలోపేతం చేసే విధంగా సభ్యత్వాలు నమోదు చేసి రానున్న ఎన్నికల్లో సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి సురకంటి రంగారెడ్డి, మండల నాయకులు దామోదర్ రెడ్డి, సురకంటిభూపాల్ రెడ్డి, రేణుక యాదయ్య, వస్పరిరవీందర్ జంగారెడ్డి, రావుల వినోద్, బాలకృష్ణ ,తదితరులు ఉన్నారు .

## స్మశాన వాటికకు రోడ్డు ఇవ్వాలని వినతి

**భువనగిరి-నవభూమి :** రాయగిరి రెవెన్యూ పరిధిలో ఉన్న లేఅవుట్ నుంచి ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ దేవాలయం, ముదిరాజుల స్మశాన వాటికకు దారి విప్వాలని భువనగిరి పురపాలక పరిధిలోని ముదిరాజ్ సంఘం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.సర్కారు ఫీజులు చెల్లించాలి విద్యార్థులు చదువుకోవడానికి సర్కార్ ఫీజులు చెల్లించకపోతే చదువులు కొనసాగేదేలా అని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్అన్నారు. కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలన్నారు.

### వైటీపీఎస్ ఇండ్ల నిర్వాసిత 133 కుటుంబాలలో

# తొలివిడత కుటుంబానికి ఒక ఉద్యోగం

- రెండో విడత మిగిలిన నిర్వాసితులకు
- విద్యార్హతను బట్టి ఉద్యోగాలు
- నేటి నుంచి వారం రోజుల లోపు దరఖాస్తుల స్వీకరణ
- సబ్ కలెక్టర్ నారాయణ అమిత్



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 21 :** నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణ సమయంలో భూములు, ఇండ్లు, కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం అందజేయడం జరిగిందని, నిర్వాసితుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగాలు కల్పించే ప్రక్రియ ప్రస్తుతం చేపట్టినట్లు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ తెలిపారు. సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సబ్ కలెక్టర్ అమిత్ మాట్లాడుతూ పవర్ ప్లాంట్ నిర్మాణంతో 169 మంది ఇండ్లు కోల్పోయారని, వారందరికీ పరిహారం అందజేసి పునరావాస కేంద్రాలకు పంపించడం జరిగిందన్నారు. భూములు, ఇండ్లు కోల్పోయిన నిర్వాసితుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించే విషయంలో తోలుతగా ఇండ్లు కోల్పోయిన వారి కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగ అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు.169 మంది ఇల్లు కోల్పోయిన వారు ఉండగా తొలి విడతగా 133 మంది కుటుంబాలలో ఒక్కో కుటుంబానికి ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. కుటుంబ సభ్యులందరూ కుటుంబంలోని ఏ ఒక్కరికి ఉద్యోగం చేయాల్సిన పేరును ఏకాభిప్రాయంతో అంగీకార పత్రంతో పాటు విద్యార్హతలు ధ్రువీకరణ పత్రాలను ఈ నెల 22 నుంచి వారం రోజులపాటు దామరచర్ల మండల తహసిల్దార్ కు అందజేయాలని తెలిపారు. విద్యార్హతలను బట్టి యాదాద్రి పవర్ ప్లాంట్ అధికారులు ఉద్యోగ అవకాశం కల్పిస్తారని సబ్ కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ ప్రారంభించే ముందు స్టేషన్ పరిధిలోని అఖిల పక్షం నాయకుల, నష్ట పోయినవారి ఇండ్లు కోల్పోయిన వారి సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మిగిలిన నిర్వాసితులకు రెండో విడత ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని, వారందరూ ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని సబ్ కలెక్టర్ తెలిపారు. తదుపరి భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారని ఆయన వివరించారు. సమావేశంలో సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ, మిర్యాలగూడ దామరచర్ల మండలాల తహసిల్దార్లు హరిబాబు, జవహర్ లాల్, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జయరాంరెడ్డి ఉన్నారు.

### డిసెంబర్ 3, 4 మిర్యాలగూడలో సీపీఎం జిల్లా మహాసభలు

# ఇంటింటికి విస్తృత ప్రచారం

- ప్రభుత్వ విధానాలపై ప్రజా ఉద్యమాలు చేయాలి
- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి





**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 21 :** డిసెంబర్ 3, 4న మిర్యాలగూడలో సీపీఎం జిల్లా 21వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజి జూలకంటి రంగారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక బృందావన్ గార్డెన్ లో సిపిఎం జిల్లా మహాసభల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాలకు నిలయంగా మారిన జిల్లాలో ఎర్రజెండాకు పేద ప్రజలు ఎప్పుడు అండగా ఉంటారని తెలిపారు. నోట్ల రాజకీయాలు వచ్చిన ప్రస్తుత తరుణంలో మిర్యాలగూడలో జిల్లా మహాసభలు నిర్వహించడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. సమస్యల కోసం చేసిన ప్రజా ఉద్యమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామన్నారు. ప్రజా ఉద్యమాలతోనే పార్టీ బలోపేతం అవుతుందని కార్యకర్తలు దానికోసం కృషి చేయాలని కోరారు. ఇంటింటి సిపిఎం ద్వారా జిల్లా మహాసభల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి రాజకీయంగా చైతన్య పరచాలని కోరారు. డిసెంబర్ 2న జిల్లా మహాసభల సందర్భంగా పదివేల మందితో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభలు విజయవంతం కోసం కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలన్నారు. మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలపై భారాలు మోపుతుందని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పన్నంగా అప్పజెప్తున్నారని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వంపై దేశవ్యాప్తంగా వ్యతిరేకత మొదలైందని విమర్శించారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి మత రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. దానికోసం ప్రజా ఉద్యమాలతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పుకొట్టేందుకు ఉద్యమాలు చేయాలన్నారు. జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ , సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, లక్ష్మీనారాయణ, కందల ప్రమీల, బండ శ్రీశైలం, సయ్యద్ హాషం, కూన్రెడ్డి నాగిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,నూకల జగదీష్ చంద్ర, రవి నాయక్, బావండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, ఆయూబ్, చౌగాని సీతారాములు, ఎండి అంజద్, తిరుపతి రామ్మూర్తి, ఎండి.సలీం, సత్తయ్య, అవుతా సైదులు, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు, ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.



# సబ్ కలెక్టరేట్ ప్రజావాణిలో 4 దరఖాస్తులు





**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 21 :**మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 4 ఫిర్యాదులు వచ్చాయి. సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ ఫిర్యాదులు స్వీకరించారు, సంబంధిత శాఖ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్. హరిబాబు, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘువరావు, ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ, ఏడిఏ బి. దేవ్ సింగ్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గేతావని, ఆర్ అండ్ బి డిఇఇ బషీర్ బేగ్, నీటిపారుదల ఏఈ అహ్మదుల్లా, అగ్నిమాపక అధికారి యాదగిరి, హార్టికల్చర్ ఆఫీసర్ షేక్ నసీమాలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వినియోగానికి యువత దూరంగా ఉండాలి




యువతకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎస్ఐ భాస్కర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 21 :** పురపాలక కేంద్రంలో సోమవారం కమ్యూనిటీ పోలీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రగ్స్ వినియోగం, సైబర్ మోసాలు, 100 యువతకు ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మత్తు పదార్థాలకు బానిసై జీవితం కోల్పోతున్నారని దానికి సంబంధించిన వినియోగం వ్యతిరేకించి అమ్మే వారిపై వినియోగించే వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే చేస్తేవారిపై చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంటామని ఆయన తెలిపారు. ఆన్లైన్ పేరట బెట్టింగ్ లు, అపరిచిత కాల్స్ పై అవగాహన ఉండటం ద్వారా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఆ త్యవసపరిస్థితుల్ల 100 ఫోన్ వినియోగించుకోవాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలోసిబ్బంది వెంకటేష్, శ్రీనివాస్, రాజశేఖర్, శేఖర్,జగన్, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉద్యోగిపై పోక్సో కేసు నమోదు

**భువనగిరి-నవభూమి :** భువనగిరిలో బాలసాధన్లో ఓ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉద్యోగిపై బాధిత బాలిక ఫిర్యాదుతో భునగిరి పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ నెల 14న అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆ సమయంలో అక్కడే ఉన్న న్యాయసేవాధికార సంస్థ సంబంధించిన అటెండర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు సదరు బాలిక ఫిర్యాదుతో జిల్లా బాలల పరిరక్షణ అధికారులు ఆదివారం విచారణ చేపట్టి భువనగిరి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### వివాదానికి దారి తీసిన ప్రముఖులు కొన్న

# కోట్ల రూపాయల విలువైన భూమి

- పహాణిలో అబాది (గ్రామకంతం) అని తేల్చారు
- నోటీసులు ఇచ్చిన మున్సిపల్ అధికారులు






**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 21 :** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం నడిబొడ్డున ఉన్న కోట్ల రూపాయల విలువ గలిగిన భూమి, ప్రముఖుల మధ్య భూ వివాదం ముదిరి తీగ లాగితే డొంక కదిలినట్టు 65 సంవత్సరాల క్రితం నుండి ఉన్న గ్రామకంతం (అబాది) భూమి అని బయట పడింది. మిర్యాలగూడ పట్టణం సాగర్ ప్రధాన రోడ్డుపై సర్వే నంబర్ 992లోని సుమారు 10 గుంటల భూవివాదం పరాకాష్టకు చేరుకోవడంతో అధికార పార్టీలో చేరిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఒకవర్గం కాగా, మరో ఇద్దరి మధ్య అమ్మకాల విషయంలో వివాదం చెలరేగింది. భూమిలో 35 శాతం వాటాను అమ్ముతానని రూ.15కోట్లు ఇవ్వాలని పట్టణ ప్రజాప్రతినిధి పేర్కొనగా, ఇద్దరి చేతిలో ఉన్న 60 శాతం భూమి అమ్మితే రూ.9కోట్లు ఇస్తానని పేచీ పెట్టడంతో విసిగి పోయిన ఇద్దరు ప్రముఖుడి కంటే ఇంకా పవర్ ఫుల్ చట్టసభలో ప్రతినిధిని ఆశ్రయించడం జరిగింది. దీంతో వివాదం రసవత్తరంగా మారింది. భూమి అంతు చూడాలని పహాని తీయడంతో ప్రముఖులు కొనుగోలు చేసిన భూమి పహానిలో 992 సర్వే నంబర్ లోని 8.38 ఎకరాలు ఆబాది అంటే గ్రామ కంఠంలోనిదని తేలింది. దీంతో మున్సిపల్ అధికారులు ఈ నెల 19న ఆ భూమి కొనుగోలు చేసిన వ్యక్తులకు నోటీసులు అందజేశారు. నోటీసు అందిన వారం రోజులలో సమాధానం ఇవ్వాలని, లేకుంటే స్వాధీనం చేసుకుంటామని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. ఇంత జరగడానికి అధికార పార్టీ ప్రజాప్రతినిధి అండ ఉందని, ఇందుకు రాజకీయ విభేదాలు కూడా కారణమని తెలుస్తుంది. చట్ట సభలో ఉన్న ప్రతినిధిని బాధితులు ఆశ్రయించడం జరిగిందని తెలిసింది. దీంతో మున్సిపల్ అధికారులు రంగంలో దిగినట్టు తెలిసింది. మిర్యాలగూడ 1962 వరకు టౌన్ మున్సిపాలిటీగా ఉండే. మొత్తం మీద 65 సంవత్సరాల క్రితం ఆ భూమిలో అప్పటి టౌన్ మునిసిపాలిటీ చైర్మన్ నరసింహారెడ్డి నివాసం, ఆయన షాపులు నిర్మించి అద్దెలకు ఇచ్చారు. ఆయన మరణించిన అనంతరం ఆ స్థలాన్ని అమ్మేశారు. రెండు చేతులు మారాయి. చట్ట సభ ప్రతినిధితో ఎడ మొహం పెడ మొహం ఉన్న పట్టణ ప్రజాప్రతినిధి వైఖరి వివాదానికి దారి తీసింది. ఇదే అదునుగా చట్టసభ ప్రతినిధి రాజకీయంగా ఈ విధంగా దెబ్బ తీస్తున్నారు.

# తప్పుడు తూకాలతో టోకరా

**ఆత్మకూర్-నవభూమి :**ఆత్మకూర్(ఎస్)లో తప్పుడు తూకాల వ్యవహారంపై ఆదివారం దళారులను నిలదీస్తున్న రైతులు ఇటీవల చివ్వెంల మండలానికి చెందిన ఓ వ్యక్తి, మరో దళారి కలిసి మూసీ ప్రాంతంలోని ఇటుకపహాడ్లో పత్తిని కొనుగోలు చేస్తుండగా తూకంలో తేడాలు రావడంతో రైతులు గొడవకు దిగారు. ఆత్మకూర్(ఎస్) మండలానికి చెందిన ఓ పత్తి వ్యాపారి చివ్వెంల మండలం గుంజలూరులో ముగ్గురు రైతుల వద్ద పత్తి కొనుగోలు చేశారు. ఒకసారి 74 కిలోలు తూకం వచ్చిన పత్తి బస్తాను అనుమానంతో రెండోసారి తూకం వేస్తే 81కిలోలకు పెరిగింది. ఏడు కిలోలు తేడా రావడంతో రైతులు ఆగ్రహించారు. కాంటాలను నిలిపేశారు.ఒక్క రోజులో వంద క్వింటాళ్ల పత్తి కాంటా వేస్తే అందులో తప్పుడు తూకం ద్వారా 10 నుంచి 15 క్వింటాళ్ల వరకు కొన్నవారికి మిగలాలి.' ఇదీ పల్లెల్లో పత్తి కొనుగోలుకు దళారులు అనుసరిస్తున్న విధానం. ఈ మోసంలో తూకం వేసిన దడువాయి రోజూ రూ.5 వేల నుంచి 10 వేల వరకు దక్కితే, లక్షల రూపాయలు దళారుల జేబుల్లోకి వెళ్తున్నాయి. రోజూ ఇదే దందా.. ఇదే మోసం. పర్యవేక్షణ చేపట్టి అడ్డుకునే వారు లేరు. గ్రామాల్లో పత్తి కొంటామంటూ వచ్చే వ్యాపారులు ఆరుగాలం కష్టించి పంట పండించిన రైతులు నిలువునా ముంచుతున్నారు.క్వింటాకు పది కిలోల తరుగు ఏళ్లకొద్దీ ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో తప్పుడు కాంటాలతో పత్తి వ్యాపారం మోసం చేస్తూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరుకాయలుగా విస్తరించుకుంటున్నారు. ముఖ్యంగా తూకంలో మోసం చేసి క్వింటాకు పది కిలోల వరకు రైతుకు తక్కువగా చూపిస్తున్నారు. దళారుల మోసాల కారణంగా రైతులు అప్పులపాలవుతున్నారు. ముఖ్యంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఈ రెండేళ్లుగా పత్తి వ్యాపారంలో దళారులు నిలువు దోపిడీకి పాల్పడుతున్నారు. తమకు నమ్మకమైన దడవాయిలను పెట్టుకొని గ్రామగ్రామాన బేరం చేస్తూ కొండి కాంటాలను ఉపయోగిస్తూ కర్షకులను నట్టేట ముంచుతున్నారు. కొండి కాంటాల వల్ల క్వింటాకు ఐదు నుంచి పది కిలోల వరకు రైతుకు తక్కువ తూకం చూపిస్తారు.వ్యాపారులతో వాగ్వాదం ఆత్మకూర్(ఎస్) మండలకేంద్రంలో ఆదివారం రెండు వర్గాలుగా మారిన పత్తి దళారులు గ్రామ పంచాయతీలో గొడవ పడ్డారు. గమనించిన స్థానిక రైతులు వారికి ఎదురు తిరిగి కాంటాలలో చేస్తున్న మోసాలపై నిలదీశారు. ఏటా పత్తి దళారుల చేతుల్లో పడి వేలాది మంది రైతులు రూ.లక్షల్లో నష్టపోతున్నారు. తూకంలో మోసాలపై తూనికలు, కొలతల శాఖాధికారులను 'న్యూస్టుడే' ఫోన్ ద్వారా సంప్రదించే ప్రయత్నం చేయగా అందుబాటులో లేరు.

